గో : రైట్. చూడు రామ్, ఇల్లాంటి మహాపట్నంలో వుండే మనుష్యులు యాంత్రికమైపోతున్నారే అని నాకు బాధ అనిపిస్తుంది. ప్రక్క యింట్లో ఎవరున్నారో తెలీదు, రోడ్డు మీద ఎదురైనా మనుషుల పలకరించే ఎవరికీ పట్టదు. నువ్వే చూడు, నాకు నా ఆఫీసులో ఎవ్వరూ తెలియరు. ఒకటి రెండింటిలో, ఒకటి రెండేళ్ళలో, మా రోజుల్లో మా పల్లెటూళ్ళో, అక్కడ కాలాలలో కూడా అందరికీ నిలువు దొరికేది. కలుస్తూ, తెలపోతే ఏమీ లేదు.

బామ్మ : అంతెందుకు, మా రోజుల్లో. మనకే మనం ఎవరో తెలిసిపోతే, యింక మిగతవాళ్ళు ఎక్కడ్నించి వస్తారు? మా తాతగారి అన్నదమ్ములు నలుగురు. రాము, వాళ్ళ సంసారాలు, మా అత్తగారు, మామగారు — అందరూ కలిసి వుండేవాళ్ళు. పెద్దవాళ్ళు ఆలోచించి ఒక పని చెప్పడం. అందరూ ఉత్సాహంగా చేయడం, అదేమిట్లనే కుటుంబగౌరవం నిలబడేది. నలుగురిలోను కట్టుగా ఒకటిగా నిలబడేవాళ్ళు. మొత్తం కుటుంబం యాభై మంది. అంతేకాక ముఠాలలో ఎవరింట్లోనన్నా శుభం జరిగినా, అశుభం సంభవించినా అందరం వెళ్ళి ఆదుకోవాల్సిందే. వాళ్ళా ఇల్లాగే వచ్చేవారు మనింటికి. ఎందుకూ, మీఅమ్మ పెళ్ళికి, మేమంతా వారం రోజులు ముందు తరలి వెళ్ళాం. ఈ రోజుల్లో యిదేమిటి, ముహూర్తానికి గంట ముందుగా వెళ్ళకపోతే తిరుగుతారు, బంధువర్గం చెప్పనక్కర్లేదు. ఆరోజుల్లో ఎంత పని చేసినా శ్రమ అనిపించేది కాదు. అల్లాంటి కొట్లు ప్రాణంగా బ్రతికిన రోజులవి.

: ఆరోజులు పోయాయండి. ఇప్పుడు స్వంత అన్నదమ్ములే సంవత్సరానికోసారి కలుసుకుంటూ వుంటారు.

సీత : ఈ రోజుల్లో అల్లా కలిసి వుండడం సాధ్యపడదండీ.

బామ్మ : సాధ్యపడదనుకునేనే, పడుతుందని అనిపించకపోవడంవల్ల లేకుండా అలమటిస్తున్నారు.

సీత : ఒక్కో పరిస్థితి. తినడంతో సామరస్యం వుంటే సరిపోయుండా ఏమిటి? ఈరోజుల్లో ఆ సామరస్యం కూడా సాధ్యపడని విషయం.

రామం: ఏమి, ఎందుకని సాధ్యపడదూ?

సీత: అప్పటి పరిస్థితులు వేరు. ఉమ్మడిగా సమిష్టిగా బ్రతుకు పండించిన కుటుంబాలవి, వ్యవసాయమే ముఖ్యమైనవి, దాని మీద జీవించే వాళ్ళు.

గోపా: కాను, పడినగాని చెప్పిందికూడా నిజమే. సమిష్టి కుటుంబవ్యవస్థ ఆనాటి ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వుండేది. ఈరోజుల్లో పట్టణాల్లో చెదరి పోయాయి. ప్రజలు వివిధ జీవన వృత్తుల్లో చెదిరిపోతున్నారు. ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా ఎవరి దారిన వాళ్ళు పోతుంటే గత్యంతరం లేదు. ఇదివరకు లాగా సాగే పరిస్థితి లేదు.

రామం : కొంతవరకు సాగుతుంది గోపాలం. కేవలం ఆర్థికంగానే చూడకు. కలిసివుండడం-అన్న కోరిక, ఆశావహ మనస్తత్వం కావాలి. మా అన్నయ్య సంగతే చూడు. తను బొంబాయిలో వుండే రోజులు, నేను దానికంతా యిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకో గలడు. ట్రాన్స్‌ఫర్ దొరుకుతుందని, అనిపించేవాడు. మన అంతా, అక్కడుండటం ఏలాగా వుంది. అక్కడే వుండాలి. అంతే, వాడు, నువ్వు, నేను అంతా కలిసి ఒకటిగా వుంటే ఎంత బాగుంటుంది చెప్పు. ఏం అన్నయ్యా, అంతే ఎందుకు లేరా, మోర్తజం అంటూ ఒప్పించాడు.

సీత : కలిసి వుండటమనేది మంచిదే కావచ్చు కాని ఒక విధంగా చూస్తే ఏ కుటుంబం యొక్క ఆప్యాయతలు ఆ కుటుంబానికే పరిమితం అవుతునే వుంటాయి. ఆర్థిక వ్యత్యాసాలను బట్టి బతేనేం, అభిరుచుల్లో అంతరాలను బట్టి బతేనేం,— చాలా విడిపోయారు మనుష్యులు యీ రోజుల్లో.

రామం : అదే— నన్నుంటపోకు, నామాలరారీ. అన్న నైకాలజీ. వదినా. వరకు— వీళ్ళే కుటుంబం అన్న నిర్వచనం చేసి మాట్లాడుతున్నాను. ఆ నిర్వచనాన్ని విస్తృతం చేయాలి. అన్నదమ్ములు, వాళ్ళ సంసారాలు, తల్లి తండ్రి— వీళ్ళంతా చేరినదే కుటుంబం అన్నదృష్టి అలవర్చుకోవాలి. మామ్మ చెప్పే

సమిష్టి కుటుంబం అదే. మన పూర్వీకులంతా సౌఖ్యం పొందింది దానివల్లే.

సీత : అట్లయితే కుటుంబసభ్యులంతా యీ ఉద్యోగాలు వదిలేసుకుని, పొలంలోనే ఆ కొంపలో ఉండిపోయి ఉండరాదూ?

రాముం : నువ్వెన్ని తప్పేకాని ఎంత చెప్పినా, మనిషికి మనిషి తోడు అవసరం అన్న యోచన లేదే సీతా?

బామ్మ : ఎందుకువచ్చిన వాదనరా రాముం. దానికి అసలే దాగుండలేదు.

గో : (వస్తున్నట్లు) వదినగారికి చాలా శ్రమయిచ్చాను నేను.

సీత : అట్టే. అటువంటిదేమీ ఆచారపడకండి. మన సమస్యలు దాస్యరియ ఒకరి నెత్తిన వేయటం గాని నాకు గిట్టదని అంటున్నాను.

రాముం : (నవ్వుతూ) సీతక్కయ్యకు సీతా, దాని నేనన్నా రాదు, పొలంవ్యవహారాలు పూర్తి, తెలివైంది, ఏమంటీ గోపాలం. (నవ్వు) ఏమంటీ అనే వచ్చే పోలం. మీరేమంటారు.

గో : ఏమంటాను, నేను వెళ్ళొస్తాను, అంటాను. బామ్మగారు, మరి నేను వెళ్ళొస్తా

బామ్మ : అదేమిటి, భోజనంచేసి వెళ్ళుదువుగాని, ఉండు.

గోపా : అమ్మో, మా ఆవిడ ఊరుకోదు. మళ్ళీ ఇటొచ్చి తననీ తీసుకుని వస్తాను. తీరిగ్గా వదినగారికి కులాసా చిక్కుతుంది.

రాముం : ఉండరా గోపాలం రాత్రేదా,

బామ్మ : రాలేదురా. పగలంతా అక్కడ తిరిగి వస్తుంటారు కదా. సాయంత్రం కూడా చూడండి వుండరేరా ఏమిటి?

రాముం : (నవ్వుతాడు) మరి అలాగ అయిపోయింది మాటన, రక్తసంబంధం ఎంత్తనా?

బామ్మ : అమ్మో, ఎంత యిదొచ్చేసింది మనవాడికి.

గో : ఏముటంది బామ్మగారూ. నవ్వుతున్నారు.

బామ : ఏంలేదు, పిడు సీతమ్మను కలవరిస్తోంటే.

గో : వాడా? దొంగవేషం అంతా. మా వదినగారు చెప్పుకోదగిన మనిషి. మాటకొంచెం కటువు కానీ, మనస్సు నవనీతం. పైగా చదివిట్లతో—

రాముం : ఆగవోయి. ఆవిడ ఎవరితోనూ పరిచయించన్ని మీ వదినగారు నిన్ను నాతో అందోంది. మనమంతా కలిసి పెద్ద యిల్లు తీసుకుని వుంటామూ అని.

గో : ఛీఛీ ఆరితే నుంచి ఆలోచన విన్నమంటావు నేను వదినగారిని అభినందిస్తున్నాను. చిన్నతనంలోలాగా మనిద్దరం కలిసి మెలిసి....

రాముం : అవును. ఒకటో పాయింటు, చిన్నతనంలో మనం అల్లరి ముద్దు ఇద్దరం ఎరుగం, రెండోది మనం యిద్దరం పిల్లల్లో అనుకుంటే బాగుండదు.

గో : నిజం రాముం, ఒక ఆఫీసు గోలట్లో ఉంటే ఎంతోగా ఆ రోజుల్ని. నిజాల్ని మర్చిపోయామంటే— (నిట్టూర్చి) ఒక్కసారి రోజు చదివింది అన్ని ఇల్లాల్ని వదిలించేసుకుని, చిన్నతనంలో లాగా పరుగు గట్టున, చెరువు నీళ్ళలో, కొబ్బరితోటల్లోన తిరుగుతూ, మామిడిపళ్ళ కోసం చెట్లకు రాళ్ళు విసిరాము, చుక్కల లెక్కలు, తేలుగా యిద్దరం మీదపడి దొర్లుతూ, ...

రాముం : గోపాలం, మీ ఆవిడ వచ్చింది, చూస్తావు,

(సీత మరో వీధిలో వస్తున్నాడు)

రాముం : (గుమ్మం) సీతా, చూడ్డానికి మా చెల్లెలు గారి ఆలాపన నువ్వుకూడా ఆడపడుచు పోన్లే అనుకుంటే యింటి పెద్ద గృహిణిగా ఉండాలి పెద్దరికం

గో : ఓయి రాముడూ, వదినగారికోసం ఒక ఇల్లు చాలు వెతుకు. మన ఆఫీసుకి ఒక ఆడిటరు వచ్చే ఆయన ఇల్లు ఖాళీ చేస్తున్నాడు. అయినా మిత్రులం అనుకుంటున్నావు. అదీ అర్థం చేసుకో మనిషి, నా ముందున్న మేనల్లుడు నీకు తెలియదు నీకు ఏమైనా. అందుకని స్వంతవాడు కదా అని అది అడిగితేనా అన్నివిధాల ప్రయత్నించినా ఎందుకో అది సరిపోతుంది అని ఈ యిల్లు చూస్తుంది.

రాముం : నిజంగా.

గో : ఊఁ నిజం.

బామ్మ : ఇంకా నిజమా అని అనుమానిస్తున్నావేంరా

రాముం : గోపాలం చెప్పాక?

రాముం : అంతా సీతవల్లే బామ్మా.

బామ్మ : అదేరా నాయనా రక్తసంబంధం.

(ఆకాశవాణి హైదరాబాదు కేంద్ర సౌజన్యంతో)

దిక్కులేని వృద్ధులకోసం

వృద్ధాప్య వేతనములు

అనాథలైన వృద్ధులకోసం రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య వేతనముల పథకాన్ని క్రితం సంవత్సరమునుంచే ప్రారంభించారు. రాష్ట్రంలోని దిక్కులేని వృద్ధులందరూ ఈ పథకం క్రింద ప్రభుత్వ సహాయం పొందవచ్చును.

పెన్షను పొందటానికి అర్హతలు :

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారై ఉండాలి. కనీసం మూడు సంవత్సరాలనుండి రాష్ట్రంలో నివసిస్తూ ఉండాలి.

2. దరఖాస్తుదారుకు 70 సంవత్సరముల వయస్సు నిండాలి.

3. దరఖాస్తుదారులకు ఏమీ జీవనాధారం ఆదాయము లేక ఆర్థికంగా కష్టాలలో ఉండి, ఈ క్రింది బంధువులు ఎవరూ లేనప్పుడే దిక్కులేనివారుగా పరిగణించబడతారు.

అ. కుమారుడు.

ఆ. కుమారుని కుమారుడు.

ఇ. పుత్రిక కుమారుడు.

ఈ. భార్య/ భర్త.

అవిటి కుమారుడు పై బంధువులలోకి రాడు.

పై బంధువులలో ఎవరైనా సరే,

అ) శాశ్వతంగా వ్యాధిగ్రస్తుడై ఉండి, ఏమీ ఆదాయం లేకుండా ఉంటే,

ఆ) అంగవైకల్యం, అశక్తత, కుష్ఠు మొదలగు కారణాలవల్ల సంపాదించలేని స్థితిలో ఉంటే,

ఇ) పదేళ్ళ నుండి దేశాంతరగతులై వారి జాడ తెలియకుండా ఉంటే,

దరఖాస్తుదారు దిక్కులేనివారుగా పరిగణింపబడతారు.

అలాగే భార్యకుపభై యైదు సంవత్సరాలు పైబడినా, ఆమెకు సంపాదించే శక్తిగాని, ఆదాయంగాని లేకపోయినా, భర్త దిక్కులేనివాడుగా గణింపబడతాడు.

4. [illegible] ఉద్యోగం [illegible] వారు కూడా వృద్ధాప్య పెన్షనుకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చును.

5. పెన్షను అర్హులైన వృద్ధుడు మరణిస్తే [illegible] ఆ వృద్ధుని [illegible] పెన్షను [illegible].

6. బిచ్చగాళ్ళు, సన్యాసులు, మఠాలలో [illegible] ఉచితంగా నివసించేవారు పెన్షను పొందటానికి అర్హులు కారు.

[illegible]

పైన చెప్పిన బంధువులున్న దరఖాస్తుదారులు విడిగా దిక్కులేని స్థితిలో ఉన్నట్లు భావించితే కలెక్టరు వారికి పెన్షను సిఫార్సు చేయవచ్చును. అలాంటి ప్రత్యేక పరిస్థితులలో జిల్లా కలెక్టరు తన విచక్షణాధికారముపై పూర్తిగా విచారించాలి.

దరఖాస్తు చేసే విధానం :

దరఖాస్తులు "ఓ. ఎ. పి." ఫారముతో పెట్టుకోవాలి. ఈ ఫారాలు తాలూకాఫీసులలోను, గ్రామాధికారి కార్యాలయములలోను దొరుకుతాయి. అవసరమైతే [illegible] ముల పైనగాని దళసరి కాగితంపైన వ్రాసిన నకళ్ళ పైనగాని దరఖాస్తు చేసుకొనవచ్చును.

2. దరఖాస్తుదారు నివసించే తాలూకా తాసీల్దారు వద్ద దరఖాస్తును దాఖలు చేయాలి. దరఖాస్తు రెండు కాపీలు దాఖలు చేయాలి.

3. దరఖాస్తులు చేరినమీదట తాసిల్దారు స్వయంగా, లేక రెవిన్యూయినస్పెక్టరు, గ్రామాధికారులు మొదలైనవారి ద్వారాగాని విచారణ జరుపుతారు. వారు ఆ విధంగా విచారించి తెలుసుకొన్న విషయములద్వారా దరఖాస్తులోని సంగతులు నిజమైనవో కావో పరిశీలించుతారు.

4. రోగుల విషయంలో దరఖాస్తుదారు పడక లేవలేకపోయినా, పనులు చేయలేకపోయినా, ఆరోగ్యశాఖ నాయకత్వం పరిశీలన జరుగుతుంది. పరిశీలన సక్రమమైనదైనట్లు రుజువైనచో దరఖాస్తు జిల్లా కలెక్టరు కార్యాలయమునకు పంపబడుతుంది. రోగుల విషయంలో ఇచ్చినటువంటి సర్టిఫికెట్టు సక్రమమైనదిగా ఎంచబడుతుంది. అది సరియైనది కానిచో ఆ విషయము చెప్పవలెను.

కలెక్టరుకు ఉన్న వయస్సుపై తీర్పు చెప్పుకుంటే తాసిల్దారు అనుకుంటే వైద్యులను సంప్రదించి.

5. జిల్లాకలెక్టరు దరఖాస్తులన్నీ పరిశీలించి రాష్ట్ర ఆర్థికశాఖకు ప్రతిదరఖాస్తుపైన సిఫార్సులు చేస్తారు. పెన్షను పరిమాణం నిర్ణయించవలెనని సూచిస్తూ వాటి నివేదిక పంపబడుతుంది.

దరఖాస్తులు నిరాకరింపబడితే ఆ విషయం తాసిల్దారుగాని దరఖాస్తుదారునకు తెలియచేయబడుతుంది. ఈ నిర్ణయం తెలిసినప్పటినుండి రెండు నెలలలోగా దరఖాస్తుదారులు ఆర్థికశాఖకు అప్పీలు చేసుకోవచ్చును.

6. రాష్ట్ర ఆర్థికశాఖ పెన్షనులను మంజూరు చేస్తుంది. ముఖ్యకార్యదర్శులతో సంప్రదించి ఆర్థికశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేస్తారు.

ప్రతి దరఖాస్తుపైని ఉత్తర్వులు జిల్లాకలెక్టరు, తాసిల్దారు, జిల్లా ట్రెజరీ ఆఫీసరు, దరఖాస్తుదారు వీరందరికి పంపబడుతాయి.

7. పెన్షనుదార్లు జీవించియున్న సంగతి తెలుసుకొంటూ ఉండడానికిగాను తాసిల్దారు, ఉత్తర్వు నకళ్ళను గ్రామాధికారులకు పంపుతారు.

పెన్షను మొత్తము అందచేసే విధానం.

1. ఒకొక్క పెన్షను దారుకు మంజూరయ్యే మొత్తం ఆతడు నివసించే ప్రాంతాన్నిబట్టి ఈ క్రింది విధంగా ఉంటుంది.

అ. హైదరాబాదు,
సికింద్రాబాదు నగరాలలో } నెలకు రు 25/-లు

ఆ. జిల్లా ముఖ్యపట్టణాలు
పెద్ద పట్టణాలు } నెలకు రు 20/-లు

ఇ. చిన్న పట్టణాలు, గ్రామాలు నెలకు రు 15/-లు

2. పెన్షనులో రెండురకాలు ఉండవు. ప్రతిమాసం నెలకు మంజూరు అయ్యేది. కొంతకాలం వరకు మాత్రమే ఇవ్వబడే పెన్షను—పెన్షనుదారు బంధువులకు ఇచ్చే పద్ధతి లేదు. పెన్షనుదారు నెలనెలగా సరఫరా కావాలి.

3. పెన్షను మంజూరైన పిదప జిల్లా ట్రెజరీ ద్వారా ప్రతినెల మనియార్డరుద్వారా పెన్షను పంపబడుతుంది. గ్రామంలో మనియార్డరు తీసుకొనవలెను.

4. ముందుగా పెన్షను మంజూరైనది తెలుపుతూ పెన్షను చెల్లించబడును.

మంజూరైన పెన్షను దీనిని అనుసరించి విచారణ జరుపబడుతుంది.

పెన్షను నిలిపివేసే కారణాలు

1. పెన్షనుదారు సత్ప్రవర్తన కలిగి యుండాలి. నేరము చేసినట్లు నిరూపితమైతే జిల్లా కలెక్టరు పెన్షను నిలిపివేయవచ్చును. లేదా తగ్గించవచ్చును.

ఇలాటి సందర్భాలలో పెన్షను నిలిపివేయుటకు, లేదా రద్దుచేయుటకు గల కారణాలను జిల్లా కలెక్టరు ఆర్థికశాఖకు పంపాలి. ఆర్థికశాఖ జిల్లా కలెక్టరు ఉత్తర్వులను మార్పుచేయగాని రద్దుచేయడంగాని చేయవచ్చును.

2. పొరపాటున పెన్షను మంజూరైనా, పెన్షను మంజూరైన సమయానికి అర్హుడు కాని వ్యక్తిగా ఉండి పెన్షనుదారు దర్శించిన ఆ పద్ధతి క్రిందికి రాకుండా పోయినా, పెన్షను నిలిపివేయడానికి జిల్లా కలెక్టరుకు అధికారం ఉన్నది. అట్టి ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొందాలి. శాశ్వతంగానుగాని, కొంతకాలమువరకుగాని, పెన్షను మంజూరైతే

ఆ నియమములు నెరవేరినప్పుడుగాని, కాలపరిపూర్తి అయినప్పుడుగాని పెన్షను నిలిపివేయబడుతుంది.

పెన్షనుదారు మరణించితే మరుసటిదినం నుండి పెన్షను ఆగిపోతుంది.

గ్రామాధికారులవద్ద కొన్ని అచ్చు ఫారములు ఉంటాయి. ఆయా గ్రామాలలో పెన్షను పొందే వ్యక్తులెవరైనా మరణించితే గ్రామాధికారి ఆ ఫారముపైన తాసిల్దారుకు తెలియజేస్తారు.

పెన్షనుదారు జీవించి యున్నది లేనిది, దిక్కులేనివాడు అనే వర్గన క్రిందికి ఇంకా వచ్చేది లేనిది ఆరేసి నెలలకొకసారి తాసిల్దారు విచారించి తెలుసుకొని జిల్లా కలెక్టరు జిల్లా ట్రెజరీ ఆఫీసరు, రాష్ట్ర ఆర్థిక శాఖలకు రిపోర్టు పంపుతారు.

ఇతర నియమములు

1. పెన్షను మంజూరు చేయడం లేదా నిరాకరించడం రాష్ట్ర ప్రభుత్వపు ఇష్టముపైన ఆధారపడి యున్నది. ఈ విషయంలో న్యాయస్థానంలో ఏ విధమైన చర్యలు జరుపడానికి వీలులేదు.

2. పెన్షను పొందేహక్కును అన్యాక్రాంతం చేయడానికి వీలులేదు.

—శ్రీమతి దుగ్గ శారదాదేవి.

SILVER JUBILEE CELEBRATIONS.

Andhra Mahila Sabha has completed 25 years of service to the Cause of Education and Welfare of Women and Children. Its Silver Jubilee will be celebrated in May this year.

Dr. S. Radhakrishnan will inaugurate the celebration **on the 17th May'62** and the *Maharaja of Mysore* will preside over the concluding function **on the 20th.** *Sri Jawaharlal Nehru* is expected to declare open the **Silver Jubilee Hall** of the Andhra Mahila Sabha **on the 19th.**

The Arts and Crafts Exhibition arranged in connection with the celebration will be declared open by *Smt. Kamala Devi Chatopadhyaya* **on the 17th.** The Handicrafts Institutes at Hydrabad, Bombay and Calcutta and other womens organisations are participating. Distinguished workers in the field of women's education and Social Welfare all over Andhra, Madras and the rest of India are taking part in the programmes arranged in connection with Silver Jubilee.

ఆకాశతారలు

శ్రీ నరిశేపల్లి లక్ష్మీనారాయణ

నీలాంబరం మీద మిణుకు మిణుకు మంటున్న తారకలను లెక్కబెడుతున్నట్టు, పక్కమీద వెల్లకిలా పడుకుని ఆకాశం వంక తదేకంగా చూస్తున్నాడు రాంబాబు. నిజానికి అతను చుక్కలను లెక్కబెట్టే ప్రయత్నంలో లేడు. కానీ ఆలోచిస్తున్నాడు. ఆనాటిమధ్యాహ్నం జరిగిన సంఘటన గాదు .... ఘర్షణనుగూర్చి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కనిపెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు చెప్పించి తనను ఇంతవాణ్ణి చేసిన కన్న తండ్రితో తాను ఘర్షణ పడ్డాడు. ఘర్షణపడకుండా సమస్యా పరిష్కారానికి మార్గం ఏర్పరచుకోవాలను కున్నాడు కానీ, అనివార్యమైంది. తన వివాహ విషయం ఇంట్లో ఇల్లాంటి తుఫానును సృష్టిస్తుందని తాను కలలోకూడా ఊహించలేదు. పుట్టగానే తల్లిని పోగొట్టుకున్న తనను క్రిందికి దించకుండా భుజాలమీద మోసి తల్లిలేని లోటును తీర్చాడు తనతండ్రి. నిజమే! అంతమాత్రాన తనపెళ్ళి విషయంలో తండ్రిగారికి అంత అధికారమేమిటి? తన వివాహ విషయంలో ఆసక్తియానికి వచ్చేవాళ్ళా! స్వేచ్ఛ తనకులేదా? ఆ మాత్రం కొంచెమైనా తనమీద లేదా? తనసఖ్యతాలతో పొత్తుగా కలిసిరావా? పెద్దలు నిర్ణయించే వివాహాలకు ఎదురులేదన్నట్టు అంగీకరించాల్సిందేనా? మనసిచ్చి ప్రేమించటం తప్పా? పెళ్ళికి మనసులుకలియటం ప్రధానంకానీ, హోదాలు, అంతస్తులు ఎంతమాత్రం కావు. ప్రేమలేనిజీవితాలు చంద్రుడు లేనిరాత్రుల్లాగ చీకటిమయంగా పరిణమిస్తాయనే విషయాన్నివారు గ్రహించలేరా?

తాను స్వర్ణను ప్రేమించాడు. పెద్దసంబంధం విషయం ప్రస్తావనకు వస్తే తనకాసంబంధం ఇష్టం లేదనీ, తాను స్వర్ణను ప్రేమించాననీ తండ్రిగారితో విన్నవించుకున్నాడు. అంతే! జమీందారుగారు కొడుకు చేసిన పనితప్పన్నట్టు అగ్గిమీదగుగ్గిలంలా భగ్గుమన్నారు.

"నాసర్వస్వం నీవేనని, నావంశాన్ని ఉద్ధరిస్తావని నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. ఈనాడు నాఆశలను కూకటి వ్రేళ్ళతో పెల్లగిస్తావట్రా. కయ్యమైనా, వియ్యమైనా సమానమైనవారితోనే జరగాలన్నారు. కానీ అందుకు భిన్నంగా జరిగితే జీవితంలో గాలివానలు చెలరేగటం తప్పదు.

అపిల్ల భోగంవాళ్ళది. వాళ్ళపూర్వీకులు కాళ్ళకు గజ్జెలు కట్టి పదిమంది ముందునిల్చుని తైతక్కలాడారు. అపిల్లన్రా నీవుప్రేమించి వరించేది? అల్లాంటి నీచజాతిపిల్లను చేసుకుంటే మన జమీందారీ పరువు ప్రతిష్ఠలు మట్టిలో కొట్టుకపోవూ? కాలేజీ చదువులు చదివి ఆర్జించిన విజ్ఞానంతో, నీవుచేసే ఘనకార్యం ఇదేనట్రా. ఎంత దౌర్భాగ్యానికి దిగజారావురా! ఛీ, నాకడుపున చెడ బుట్టావ్!" అని మందలించాడు. ఆమందలింపు వెనుక దాక్కున్న తండ్రిగారి హృదయంలోని వ్యథ తనకు అర్థంకాకపోలేదు. కానీ తనమూగబాధ తండ్రిగారు ఎలా తెలుసుకుంటారు? తన ఆవేదనను తండ్రిగారు ఎలా అర్థం చేసుకుంటారు? తనకోర్కెను వారు ఎట్లామన్నించ గలుగుతారు? స్వర్ణ ఏదోషమూ ఎరుగని అమాయకురాలు. ఎంత సహృదయం ఆమెది! నాన్నగారి మాటలు వింటే నవనీతంలాంటి ఆమె హృదయం ఎంత సంక్షోభానికి గురియవుతుందో! ఆమె మనస్సులో ఎటువంటి మంటలు రగుల్కొంటాయో! ఐనా విపరీతార తండ్రిగారికి నచ్చచెప్పటానికి తాను శాయశక్తుల కృషి చేశాడు.

"నాన్నగారూ! ఏనాడో వాళ్ళపూర్వీకులు కాళ్ళకు గజ్జెలుకట్టారని, ఈనాడు ఏపాపమూ ఎరుగని స్వర్ణను శిక్షించటం న్యాయమేనంటారా? స్వర్ణ అథం శుభం ఎరుగని అమ్మాయి. అందవతి. గుణవతి. ఆమెను మీ కోడలిగా స్వీకరిస్తే మన జమీందారీ వంశప్రతిష్ఠలు పెరుగుతాయి కానీ, ఏమాత్రం తరగవు. ఈవిషయంలో మీఅభిమతానికి విరుద్ధంగా ప్రవర్తించాలని కాదు కానీ మీముందు ప్రస్తుతం, ఏకరువు పెట్టిన విషయాలను ఒక్కమారు పరిశీలించండి. బాగా ఆలోచించండి" తాను అర్థించాడు.

"బాబూ! ఇంత స్వల్ప విషయాన్నిగూర్చి అంత ఆలోచించే వ్యవధి నాకు లేదు. జీవితంలో అడుగడుగునా ఇల్లాంటి అల్పవిషయాలకు ప్రాముఖ్యత నిస్తే మన జమీందారీ పేరు ప్రతిష్ఠలు కాలగర్భంలో కలసిపోవటానికి ఎంతో కాలం పట్టదు. ఈ విషయాలను గూర్చి బాగా ఆలోచించే ఈ మాటలు చెబుతున్నాను. నీవు చెబుతున్న ఆ అమ్మాయి అందవతి కావచ్చు. గుణవతి అంతకంటే కావచ్చు. అంతమాత్రాన సంప్రదాయాలు పక్కకుపోతాయి. మారిన కాలాన్ని బట్టి, మారుతున్న పరిస్థితులకొద్దీ, మనస్తత్వాల్లో కూడా మార్పులనేది తొంగిచూడవచ్చు కానీ అనాదిగ సంక్రమించే సాంప్ర

దాయాల వంవత్సరం నశిస్తుందా? పన్నీరు పోసి పెంచినా పుల్లికిమల్లెల గంధం ఏర్పడుతుందా? అదంతా మన వెర్రి. కేవలం భ్రమ. "పుర్రెకో బుద్ధి, జిహ్వకో రుచి" అన్నట్టు ఒక్కొక్కరి ఆలోచనలు, ఒక్కొక్కరి అభిరుచులకు మధ్య లోతైన అగాధాలుంటాయి. ఏ సమస్యనైనా తార్కికంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావటమనేది ప్రతిమానవుడు తన ప్రథమ కర్తవ్యంగా భావించాలి. అందుకు కాదనేవారు కాలప్రవాహంతో ఎదురీత ఈదాల్సివుంటుంది, అనుభవజ్ఞుణ్ని. భావిలో నీ శ్రేయస్సును కోరేవాణ్ని. ఆలోచించి చెబుతున్నా. ఆ అమ్మాయిని మరచి ఈ సంబంధానికి ఒప్పుకో."

"నాన్నగారూ! ఒక్కగానొక్క కొడుకుననే మమత కొద్దీ నన్ను ఎంతో గారాబంగా పెంచి తల్లిలేని కొరతను తీర్చారు. మీకుమారుడు తప్పుచేశాడనే అనుకోండి. కాని పిల్లలు చేసిన తప్పులను ఒప్పులుగా భావించి మన్నించటమనేది పెద్దలకర్తవ్యం, ఇటువంటి విషయాల్లో నేను మీకు చెప్పేటంతవాణ్ని కాను కానీ నేను చేసిన ఈచిన్న తప్పును మన్నించి ఉభయులను ఒక ఇంటి వారిని చేసి ఆశీర్వదించండి" రాము దీనంగా వేడుకున్నాడు.

"బాబూ! తెలియక చేసే తప్పులకంటే తెలిసిచేసే తప్పులు చాలా ప్రమాదమైనవి. తెలియక చేసే తప్పులు మన్నింపబడుతాయి. కానీ తెలిసిచేసేవాటికి శిక్షలు అనుభవించకతప్పదు. పిన్నలు చేసేతప్పుల్ని సరిదిద్దే బాధ్యత పెద్దలమీద ఉంటుంది కనుకనే ఆ అమ్మాయిని మరచిపొమ్మనిచెబుతున్నా! పదికాలాలపాటు జమీందారీ పరువు ప్రతిష్ఠలను నిలుపమంటున్నా! అల్లాచేయి కాదంటే విషమించబోయే పరిస్థితులకు నీవు తలఒగ్గక తప్పదు. ఇక వెళ్ళు. ఇప్పటికే చాలఆలస్యమైంది. భోజనంచేసిపడుకో"

అంతే ఘర్షణ ముగిసింది. తుఫాను వెలిశాక ప్రశాంతత ఏర్పడేట్టు ఘర్షణ అంతమయ్యాక వాతావరణంలో ఉద్రిక్తత తగ్గుముఖంపట్టి ప్రశాంతత ఏర్పడింది.

"చిన్నబాబుగారూ! భోజనంచెయ్యకుండా ఏమిటా ఆలోచనలు. లేవండి భోజనానికి" అన్నరాజన్న పలుకులతో రాంబాబు ఆలోచనలు, దీపకాంతికి చెదరిన చీకట్లలా చెదరిపోయ్యాయి.

"ఆకల్లేదు, రాజన్నా! తీసికెళ్ళు"

"అదేమిటి బాబుగారు! భోజనం చేయకుండా పడుకుంటే పెదబాబుగారు నామీద కోప్పడతారు. కాసింత ఎంగిలిపడండి"

"రాజన్నా! నీకెన్నడు చెప్పేది? ఆకల్లేదన్నాక తీసికెళ్ళు!"

రాంబాబు కేకతో రాజన్న "ఆపీసరు కేకకు హడలి పోయే గుమస్తాలా" కుదేలైపోయి, పాలగ్లాసును అక్కడే వదలి, భోజనపళ్ళెరం తీసుకొని మెట్లదిగి వెళ్ళిపోయ్యాడు. భోజనంలేకపోతే కనీసం పాలైనాత్రాగి పడుకుంటాడని రాజన్నకుతెలుసు. రాజన్న వెళ్ళిపోయ్యాక రాంబాబు బాధతోగట్టిగ కళ్ళుమూసుకున్నాడు. కాని మస్తిష్కంలోని ఆలోచనల పోరాటంవల్ల కనురెప్పలు మూతలుపడలేదు. మళ్ళీ ఊహాలోకంలో పడ్డాడు.

తండ్రిగారితో ఒప్పించి, తాను స్వర్ణను వివాహమాడుతానని ప్రమాణంచేశాడు. స్వర్ణ తనమీద ఎన్నో ఆశలు పెట్టుకుంది. స్వర్ణ తన ఐశ్వర్యాన్ని వరించలేదు కానీ తన అనురాగాన్ని ఆశించింది. తనహృదయంలో కొంత చోటును అభిలషించి అర్థించింది. ఆమె ఆశలను ఫలప్రదం చేయటానికి తాను అంగీకరించాడు. పేదరాలైన ఆమె జీవితాన్ని ఉద్ధరించటానికి తాను పూనుకున్నాడు. తండ్రిగారిని సమీపించేసరికి ఆ ఆశయాలు కాస్తసిద్దారి కుప్పల్లా నిర్జీవ ప్రపంచంలోనికి త్రోసి వేయబడ్డాయి, ఎంతోనిర్దాక్షిణ్యంగా.

తాను స్వర్ణకు ఏమనిసమాధానం చెప్పాలి? రేపు ఆమె తనముఖంచూచీ చూడడంతోటే "రామూ, మనపెళ్ళి విషయం ఏమైంది.? మీ నాన్నగారితో మాట్లాడావా? ఇంతకీ కాయా? పండా?" అని ప్రశ్నలవర్షం కురిపిస్తుంది. తాను ఏమనిచెబుతాడు?

తానునోరారా "స్వర్ణా! మన కోర్కెలు ఫలించాయి. నాన్నగారు మనవివాహానికి అంగీకరించారు" అనే రెండుముక్కలు ఆమెసముఖంలో పల్కించేభాగ్యానికి నోచుకోనపుడు ఆమెకు తానిచ్చే జవాబేమిటి....?

ఒకవేళ 'నాన్నగారు మనపెళ్ళికి ఒప్పుకోలేదు స్వర్ణా' అనిపలికితే ఆమెఎల్లాటి స్థితికి గురియవుతుందో తాను ఊహించగలడా? తాను ఆమె పట్లవల్లించిన ఆశయాల మాటేమిటి? తనఆశయాలకు సంకెళ్ళు పడటమంటే ఆమె ఆశాసౌధాలు పునాదులతో సహా కూలిపోవటమే. అటువంటప్పుడు ఆమెకు తనమొహం ఎలాచూపటం? ఏదిదారి.?"

ఆకాశంలో క్రమంగా మబ్బులు తొలగి విశాల విశ్వం మీదికి వెలుగు కిరణాలు ప్రసారమైనట్లే ఆలోచనలు క్రమంగా తొలగి అతనిమనస్సును ప్రశాంతత ఆవహించింది. మగత నిద్రలోపడి, అలలు అలలుగా చెంపలమీదుగ ప్రవహించే కన్నీటిని తరచుతుడిచి వేస్తూ కొంత సమయానికి రాంబాబు గాఢనిద్రలో పడిపోయాడు. వారి ఆలోచనలతో తనకేమి ప్రమేయం లేదన్నట్లు గోడ గడియారం ముల్లులు తమంతటతాము సాగిపోయాయి.

ఉదయం రాంబాబు ప్రక్కమీదినుంచి లేచేసరికి తొమ్మిదిగంటలు దాటింది. అతనికళ్ళు బాగా ఎర్రబారాయి. రాత్రిభోజనం లేకపోవటం వల్లనేమో అతని కడుపులోని ప్రేవులన్నీ నిలువునా దహించి వేస్తోంది. తూలుతూ లేచి వెళ్ళి నిలువుటద్దంముందు నిల్చుని, చెదరిన తలవెంట్రుకలను దువ్వుకొని, బాత్ రూమ్ వైపు నడక సాగించాడు. స్నానం ముగించుకొని వచ్చేసరికి రామన్న ఉపహారం సిద్ధంచేసి "బాబు! పెదబాబుగారు ఉదయం సిరిపురం వెళ్ళారు. సాయంత్రం వస్తానని మీతో చెప్పమన్నారు." అని అన్నాడు రామన్న. "అల్లాగేలే!" నంటూ రాంబాబు టిఫన్ ముగించి, రేడియోస్విచ్ ఆన్ చేసి కుర్చీలో కూచున్నాడు.

"నిన్నటిరోజు తాను పార్కుకెళ్ళక పోవటంవల్ల స్వర్ణ తనకోసం దీపాలు వెలిగేవరకు ఎదురుచూసి బహుశా తనపై కోపగించుకుని వెళ్ళుంటుంది. అహా, స్వర్ణ అలాంటిదికాదు. తానేదో తొందరలో మునిగి ఉన్నట్లు భావించి వెళ్ళి పోయుంటుంది." అని పిచ్చి పిచ్చిగ ఆలోచించాడు. కొంతసేపటికి చికాకేయటం వల్ల రేడియోస్విచ్ ఆఫ్ చేసి, పియానోముందు కూచున్నాడు. కొంతసేపటికి అపస్వరాలు వినిపించటం వల్ల, అక్కడనుండి లేచి త్రిమూర్తి పార్కుగుండా క్లబ్బుకు దారితీశాడు, పార్కులో స్వర్ణ ఏమైనా అగుపిస్తుందేమోనని. పార్కులో స్వర్ణ అగుపించకపోవటం వల్ల ఆమె ఇంటివద్ద కెళ్ళాలనుకున్నాడు కానీ సాయంత్రం ఎలాగూ పార్కుకు వస్తుందనే ఊహతో తిన్నగా క్లబ్బు చేరుకున్నాడు.

రోజూకు మల్లే ఆరోజుసాయంత్రం స్వర్ణ పార్కులో ఏకాంతగా కూచుని ఏదో ఆలోచిస్తోంది. అప్పటికింకా నీరెండ ఉన్నా, అహస్కరుడు అలసిపోయి విశ్రాంతి తీసుకోటానికన్నట్లు పశ్చిమాద్రిని క్రుంగబోతున్నాడు. అడుగులో అడుగు వేసుకుంటూ రాంబాబూ నెమ్మదిగా స్వర్ణను సమీపించి ఆమె వెనుకనే కూచుని చిన్నగా దగ్గాడు. స్వర్ణ ఉలిక్కిపడి వెనుదిరిగి చూచి అమందానందంతో "రామూ" అని అతని భుజంమీద వాలిపోయింది, ప్రవాహంలో మునుల్లా. ఆమె కళ్ళలో నీటిబిందువులు గిర్రునతిరిగాయి. స్పష్టంగా అగుపించని ఆ ఆనందబాష్పాలు అతని హృదయానికి ముత్యాలుగ పరిణమించాయి. "ఎందుకాలస్యం?" అని అడుగుతున్నట్లు ఆమెగడ్డాన్ని తన మునివ్రేళ్ళతో లేవనెత్తి కన్నీరు కాస్త తుడిచాడు.

"రామూ! మనపెళ్ళి సంగతినాన్నగారికి తెలియచేశావా! వారేమన్నారు?" అన్నట్లుంది స్వర్ణ ప్రశ్నించింది. రాంబాబు గతుక్కుమన్నాడు. ఇంతత్వరగా ఆమెనుండి అటువంటి ప్రశ్న వస్తుందని అతను ఊహించలేదు.

"ఇంకా ఏమీతెలుపలేదు స్వర్ణ! వీలుచూసుకొని నాన్నగారికి తెలియచేస్తా! వారేమీ అభ్యంతరం చెప్పరు. మన పెళ్ళివిషయంలో నీకేవెతనా అక్కర్లేదు." అని ధైర్యంచెప్పాడు రాంబాబు, తన హృదయంలో కల్లోలాలనుండి చెలరేగిన ఒక విధమైన ఆందోళనను అణచివేస్తూ. ఈ సమాధానంతో సంతృప్తి చెందటంవల్లనేమో స్వర్ణ అతనిచేతుల్లో వాలి కనురెప్పలుమూసింది. రాంబాబు హృదయంలో ఒకవంక సంతృప్తి, మరోవంక అసంతృప్తి, ఒకవైపు ఆనందం మరోవైపు విచారం. ఒకదిక్కు సంతోషం, ఒకదిక్కు విషాదం ద్వంద్వయుద్ధం ప్రారంభించాయి. క్లబ్బులో కొంత సమయం గడిచాక ఇద్దరూ లేచి తమ తమ ఇళ్ళ వైపు దారితీశారు.

ఇంట్లో అడుగెడుతుండగానే "బాబూ! ఇలా రా!" అని కేకేశారు సిరిపురం నుండి అప్పుడే తిరిగివచ్చిన జమీందారుగారు.

"ఏమిటి నాన్నా!" అంటూ తండ్రిదగ్గర కొచ్చాడు రాంబాబు.

"ఏమీలేదు. ఆరోజు నీవు సిరిపురం అమ్మాయిని చూశావుగా. ఆసంబంధం నిశ్చయించుకొని వచ్చాను. ముహూర్తానికి పదిరోజులవ్యవధి ఉంది. ఈ రోజునుండి పెళ్ళిప్రయత్నాలు జోరుగా సాగితేకానీ ఏర్పాట్లన్నీ బ్రహ్మాండంగా చేయించటానికి అవకాశముండదు."

ఈ వార్త వినటంతో నెత్తిన పిడుగు పడ్డట్టు బాధపడ్డాడు రాంబాబు.

"నాన్నగారూ! ఈ సంబంధం నాకు ఇష్టంలేదని మీతో ఇదివరకే మనవి చేసుకున్నాను. కానీ మీరేమీ నిర్ణయం చెయ్యలేకపోయారు. జరిగిపోయిన దానిని గురించి వ్యాఖ్యానించటం వివరంగాను ప్రయోజనకరమనిపించదు. క్షమించండి" అని పలికాడు రాంబాబు. ఆనిరీక్షితంగా వివరించి చెయ్యి పెట్టి ప్రశ్నలు అడగలేకపోయాడు. శరోవేదన అధికమై బాబు సుందరంగా ఉడుకు తున్నట్లనిపించింది. నెమ్మదిగా, భారంగా మెట్లెక్కి మేడమీదికి వెళ్ళిపోయాడు. తన ఆశయం నెరవేరినట్లు అమ్మందాయగారి వదనంలోని చిరునవ్వు చిందులాడింది.

రామాపురంలో వారంరోజులు బహుపుగా జరిగిపోయాయి: ముహూర్తానికి రేపల్లె సూరయ్యగారు ఉండటం వల్ల, ఒకవైపున పెళ్ళిపనులు చకచకా సాగిపోతున్నాయి. మరోవైపు మన తిప్పయ్య మాసనిక ఆందోళనతో కుములిపోతూ రాంబాబు క్షీణంగా తయారయ్యాడు. మనం చూసిన స్వర్ణ పేరాంతంలో, తాను అనుభవించలేకపోవటం వల్ల ఏర్పడిన వ్యధతో, తనను చూడాలనే కాంక్షతో తనకోసం ఎల్లా నిరీక్షిస్తోందో, తమ పెళ్ళివిషయం తాలూకు సువార్తా వినటానికి ఎంత తహతహలాడుతోందో నన్న ఆలోచనలను గూర్చి ఆలోచించటంలోనే అతను కాలాన్ని వినియోగించసాగాడు. ఇల్లంతా బంధువులతో కోలాహలంగా ఉంది.

ఆరోజు సాయంత్రం కుర్చీలో కూర్చుని పరధ్యానంగా ఉన్న రాంబాబు దగ్గరకొచ్చి "చినబాబుగారూ, ఇయ్యాల ఉదయం స్వర్ణమ్మగారు మీకిమ్మని ఈ ఉత్తరం ఇచ్చారు" అని అంటూ మొలనుండి ఓ ఉత్తరం తీసి ముందుకు చాచాడు.

"ఆ! స్వర్ణ ఇచ్చిందా!" అంటూ చివాలున తీసుకొని తేరితనగదిలోనికెళ్ళి తలుపు వేసుకొన్నాడు. ఉత్తరం విప్పి చదివాడు.

"ప్రియమైన రాముకు,

వారంరోజులపాటు మీ దర్శనభాగ్యం కరువయ్యేసరికి విషయమేమిటో బోధపడక, సాహసించి నిన్నటిరోజున మీఇంటి ఆవరణలో అడుగెట్టాను. నేనెవరో తెలుసు కున్నాక మీనాన్నగారు నన్ను చరామడా నోటికివచ్చినట్లు దూషించారు. నీకు దక్కరావాలంటే ఎంతైనా ఇస్తాను కానీ మావాడిమరచిపో, మావంశగౌరవం కాపాడు. నిన్నుమానాల్సి నిజంగా ప్రేమించినంతే ఈమాత్రం త్యాగంచెయ్యి" అని ప్రతిమలాడారు. మీదిపాదం మరో అమ్మాయితో వ్రాయస్తున్నందుకు నేను బాధపడటంలేదు, మీనాన్నగారు నన్ను దూషించినందుకు నేను ఏమాత్రం కోపపడటంలేదు, కానీ మమ్మల్ని ఒక్కమాట చూడ్డా నికి మీనాన్నగారు అనుమతించనందుకు నేనెంతో దుఃఖి స్తున్నాను. మనపెళ్ళికి విజాత్యంతరము ఉందనీ, మీనాన్నగారు తప్పక అంగీకరిస్తారనీ మీరునాతో చెప్పారు. నేనుకు ప్రమాణాలనున్నట్టి నిరుడన్న పత్ర చేతపట్టి వదలిపోరని అనిందాను, కానీ నాకలలు ఇల్లా అడియాసలై పండినమోడుగా తయారవుతాయని అనుకో లేదు. నేనుమీకు ఇవ్వలేకపోయిన అనుభవాలని మమ్మల్ని ప్రేమించలేదు కానీ మనపెళ్ళి తదర్యాలు, ఉదాత్త భావాలుగల నిన్నొదయాన్ని అర్థంచేసుకోవ, అందులో కొంత పోతీష్ణమని అర్థంయాను. అందుకు మీ ప్రేమ త్యాగాలు కానీ మీప్రయత్నంలేక ఏది చెప్పలేనంటి. మీరిదటతల స్త్రీ ద్వయమునిద తిలిపింది. అందుకే మీ తప్పుకు మేము కోడు. అది కేవలం నాదురదృష్టం. మమ్మల్ని విడిపోయినగిరి మన ఉభయులయిల్లా ఒకవిధమైన చరిత్రను సృష్టించుకోవాలని తాపత్రయపడ్డాను, కానీ చరిత్రలో అగుపించకుండా పోవాల్సొచ్చింది. ఈనాడు మనప్రేమ పవలమైనంత అదికేవలం ఐశ్వర్యానికి పేదరికానికి గల చిరంతర సంఘర్షణ ఫలితమేనని నాభావన. ఈఉత్తరంమీకు అందేలోగా నేను ఈలోకానికి దూరమై యుంటాను. ఈజన్మంలో కాకపోతే వచ్చేజన్మలో నైనా మన వివాహానికి భగవంతుని ఆశీర్వాదంలభిస్తే అంతేచాలు. మీక్షేమమే నాక్షేమం. శెలవ్.

మీ స్వర్ణ."

"స్వర్ణా!" అని గట్టిగా అరిచాడు రాంబాబు. అతని హృదయం కల్లోల కడలిలా పొంగిపోతూ ఘోషించటం ప్రారంభించింది.

"స్వర్ణా!" నీకన్నట్లు ఐశ్వర్యానికి, పేదరికానికి మధ్య గల సంఘర్షణఫలితమే మనవిడిపాటుకు కారణమైంది. నేనూనీవద్దకే వస్తున్నా. నీవులేని ఈప్రపంచంలో నేను ఒక్కక్షణమైనా బ్రతకలేను" అని అన్నాడు గట్టిగా.

కొంతసమయం గడచింది. దీపాలువెలిగాయి. రాంబాబును భోజనానికి పిలవటానికి మేడమీది హాలుగది లోనికి వచ్చాడు రాజన్న. రాంబాబుఅక్కడ అగుపించక పోవటంతో అతని గదితలుపు త్రోసి లోనికెళ్ళాడు. వెంటనే కెవ్వుమని కేక వేసి బయటికివచ్చాడు. పరు

గట్టిగానిట్ల "బాబుగారూ! చినబాబుగారు గుళికలువేసి పక్కలో వాలిపోయ్యారు; వారిపాలకంమూస్తే నోట నురుగు వస్తుంది." అని జమీందారుగారితో చెప్పారు.

"ఆ!" అంటూ కంగారుగా జమీందారుగారు డాక్టరుకు కబురంపి మేడమీదికెళ్ళారు.

"బాబూ, బాబూ" అని పెద్దగాఅరిచారు. కళ్ళు తెల్లగావున్నాయి. జవాబులేదు. డాక్టర్ వచ్చి పరీక్షించి పొటాసియమ్ సైనైడ్ మ్రింగాడని తేల్చి చెప్పారు. కొడుకు శవంపైబడి జమీందారుగారు మొత్తుకున్నారు. బంధువులంతా శోకసాగరంలో మునిగిపోయ్యారు.

రాంబాబు అంత్యక్రియలు జరిగిన మూడురోజులకు, స్వర్ణ జబ్బుపడ్డమనిషి దానితో ఆమెశవం తేలింది. స్వర్ణ తల్లిదండ్రులు ఇంటికిమంటికి ఏకధారగా ఏడ్చారు. "గొప్పింటిసాంగత్యం పనికిరాదంటే విన్నావుకాదమ్మా" అని శవంమీదపడి విలపించారు.

రోజులుపుచ్చే అర్ధరాత్రికూడా కనపాకముందు నుంచి మెతకముడ వెళ్ళకటాపడుతున్న చీకటి ఫెళఫెళాంతు ఆకసం వరకు భయంకరంగా మోగుతున్న రాణివ్వలు ఎక్కడో దూరాన ఉన్నవాలతోబడి వెలిగే తారలు రెండుఅధికంగా అగుపించాయి.

"ఒకటి రాంబాబు; రెండోది స్వర్ణమ్మ" అని మురిసిపోయి, రెండు అనుకుంటున్నాడు రాత్రుడు రాబిన్న.

వార్తావళి

రాష్ట్రసమాచార, పౌరసంబంధ శాఖవారు, ఏర్పాటు చేసిన సమాచార కేంద్రములు ఒక మహిళా విభాగము యిటీవల ప్రారంభింపబడినది. గవర్నరుసతి శ్రీమతి లలితాసబారు ప్రారంభోత్సవము చేస్తూ, స్త్రీలు ముందడుగువేసి, దేశాభివృద్ధి పథకాలలో పురుషులతో సమానముగా పాల్గొనవలెనని ఉద్బోధించారు. గ్రంథపఠనానికి కూడా స్త్రీలు ప్రోత్సాహించుకోవాలని చెప్పారు.

ఈ శాఖ సంచాలకులు శ్రీ నరేంద్ర లూథర్ స్వాగతమిస్తూ, సమాచార కేంద్రములు రెండుగదులు స్త్రీలకోసం ప్రత్యేకించబడినవనీ, అక్కడ పత్రికలు, పుస్తకాలు ఉంచబడుతున్నవనీ చెప్పారు. శ్రీమతి శ్యామలాదేవి కృతజ్ఞతాభివందనములర్పించిన తరువాత బహుమతి ప్రదానము జరిగినది.

బృందగానము, భరతనాట్య ప్రదర్శనములతో నాటి ప్రారంభోత్సవము ముగిసినది.

స్త్రీ విద్యనుగురించిన, సదస్సులు, రాష్ట్రవిద్యాశాఖ అధ్యక్షతన మార్చి మొదటివారంలో హైదరాబాదులో జరిగాయి. వీనిలో శ్రీ గోపాలరావు ఎక్బోటే, రాష్ట్ర స్త్రీవిద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి సి. అమ్మన్నరాజా, జిల్లా విద్యాధికారులు, కళాశాలల, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మొన్నగువారు పాల్గొన్నారు. పల్లెప్రాంతాలలో ఉపాధ్యాయునుల కొరత బాలికల అవసరాలకు తగినటువంటి పాఠ్యప్రణాళిక లేకపోవడం, కొన్ని ప్రాంతాలలోని ప్రజలు సాంఘికంగా వెనుకబడియుండడం — ఈ కారణాలుగా బాలికలవిద్య వెనుకబడిందని భావించారు. మూడవప్రణాళిక కాలానికి బాలికల విద్యకై కేటాయించిన 681 లక్షల రూపాయలు సవ్యంగానూ సరిపోదనికూడా తీర్మానించారు. పాఠశాల, గృహము, సంఘము — యీ మూడిటి మధ్య సమన్వయంలేక పోవడం వలన బాలికలవిద్య

వెనుకబడియుండరాదని, స్త్రీలు ఉపాధ్యాయవృత్తిం [illegible] సన్మానము [illegible].

ఈ విధంగా పాఠశాలలు నెలకొల్పడమే కాక, కొన్ని ముఖ్యమైన విషయాలలో [illegible] నడుపుతోంది. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు గల [illegible] ప్రాథమిక [illegible] శాలలకు 10 రు. ఐదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలకు 5 రు. ఉపకారవేతనం, వయోజన పాఠశాలలో [illegible] ఉచితంగా [illegible].

[illegible] పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థినులు పొందినవారికి [illegible] [illegible] ఈ సంస్థ [illegible] బాలికలు [illegible] నిర్వహించారు. ఉపాధ్యాయులకు [illegible].

రాష్ట్రంలో మరి కొన్ని ప్రాంతాల్లో [illegible] నడపాలని, [illegible] [illegible] [illegible] నేర్పాలని అన్నారు.



స్త్రీల సమాచారం కేంద్రంయొక్క ప్రారంభోత్సవ సందర్భంలో తీసిన చిత్రం—ప్రసంగిస్తున్న శ్రీమతి లలితాసర్కార్, శ్రోతలలో ఒక భాగం.



స్వర్గీయ శ్రీమతి

పప్పు కామాక్షమ్మగారు

★

శ్రీమతి పప్పు కామాక్షమ్మగారు 11-11-'62 తేదీన స్వర్గస్థురాలైనారని తెలుపుటకు మిక్కిలి విచారించుచున్నాము. వీరు (ప్రొఫెసర్ ఆఫ్ ఇంజనీరింగ్) పప్పు సుబ్బారావుగారి సతీమణి. ఈమె వయస్సు డెబ్బది సంవత్సరములు. నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు వీరికి గలరు. ఆంధ్రదేశమున మిక్కిలి ప్రసిద్ధిగాంచిన కోనసీమయందు పేరమ్మ అగ్రహారమున 1-1-1892 న వీరు జన్మించినారు. సుప్రసిద్ధ వైదిక ద్రావిడ కుటుంబమునందు జన్మించుటచే ప్రాచీన సాంప్రదాయములందు స్వతస్సిద్ధమైన మక్కువ వీరికి గలదు. వీరితల్లి శ్రీమతి వెంకటలక్ష్మమ్మగారు, తండ్రి శ్రీ వేదనారాయణమూర్తిగారు. వీరు న్యాయవాద వృత్తిని స్వీకరించుటయేగాక కవి పండిత పోషకులైన సుప్రసిద్ధ దేశభక్తులని పేరు గాంచినవారు. శ్రీమతి కామాక్షమ్మగారుకూడ తమ తండ్రిగారివలెనే సహజమైన గుణసంపత్తిచే అతిథి అభ్యాగతులను సేవించుట సముచితమైన సాంఘిక సంస్కారములయందు పాల్గొని పని చేసియున్నారు. అందును మహిళోద్ధరణమునందు మిక్కిలి యుత్సాహమును శ్రద్ధల వహించి పనిచేసిరి. వీరు మన ఆంధ్ర మహిళాసభకు యావజ్జీవ సభ్యురాలు కావడమే కాకుండ తరుచు సభలలో జరుగుచుండు కార్యక్రమములలో పాల్గొని సర్వవిధముల సహాయపడుచుండెడివారు. భగవంతుడు వీరి ఆత్మకు శాంతిని చేకూర్చుగాక యని ప్రార్థించుచున్నాము.

ఆంధ్ర మహిళా సభ

మైలాపూర్ - మద్రాసు

మహిళా విద్యాలయము	: హిందీ, కాశీవిశ్వవిద్యాలయము అడ్మిషన్, ఆంధ్రా మెట్రిక్. ఎస్.ఎస్.ఎల్.సి., పరీక్షలకు శిక్షణ.
పారిశ్రామిక విద్యాలయము	: కుట్టు, ఎంబ్రాయిడరీ, ఊలు అల్లికలు, తోలు పనులు, చేనేత, అచ్చుకూర్పు, ముద్రణ, బైండింగ్ ఇత్యాది పరిశ్రమలలో గవర్నమెంటు పరీక్షలకు శిక్షణ. బీద విద్యార్థినులకు ఉచితము.
మహిళా మందిరము	: విద్యార్థినులకు వసతి గృహము.
ఆంధ్ర మహిళ	: స్త్రీలలో విద్యా వ్యాప్తికై స్థాపించ బడుచున్న సచిత్ర మాస పత్రిక
నర్సింగ్ హోమ్	: స్త్రీ శిశు సంరక్షణాలయాలు, ప్రసూతిశాల, ఉచిత వైద్యశాల, కుటుంబ నియంత్రణశాఖ, దంత వైద్యశాల—అడయారులో నిర్మింపబడినవి. భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖవారి పథకాన్ని అనుసరించి, సంక్షిప్త నర్సు ఎయిడ్—మంత్రసాని పనులలో శిక్షణ ఇవ్వబడు చున్నది. ఫామిలీ ప్లానింగు వర్కర్సుకు శిక్షణ కూడ ఇవ్వబడుచున్నది.
ఆర్థోపెడిక్ సెంటర్	: వికలాంగులగు బాలబాలికలకు సంరక్షణ, విద్య ఇచ్చే సంక్షేమ కేంద్రం.
ముద్రణాలయము	: విద్యార్థినులకు అచ్చుకూర్పు, బైండింగ్, ప్రూఫురీడింగు, మొదలైనవి ఉచితంగా నేర్పబడును. ప్రింటింగు జాబ్ వర్క్సు చేయబడును.
నాగేశ్వర శిశువిహార్	: పిల్లల విద్యావినోద కేంద్రం ప్రాథమిక పాఠశాల నడుప బడుచున్నది.
వనితా బాలవిహార్	: స్త్రీలకు, పిల్లలకు, పార్కు, ఆటస్థలం

ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదు

హైదరాబాదు శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు : (1) రీజనల్ హోంక్రాఫ్ట్సు, (2) సంక్షిప్త విద్యాప్రణాళిక, (3) చేనేత శిక్షణ- ఉత్పత్తి కేంద్రము, (4) పౌర సంక్షేమ కార్యక్రమ పథకము, (5) వసతిగృహము.

ANDHRA MAHILA Regd. No. M 7448

"ఆంధ్రమహిళ"

★

ఆంధ్ర రాజధాని హైదరాబాదునుండి
'ఆంధ్ర మహిళ'ను ప్రచురించుటకు ఏర్పాట్లు
చేస్తున్నాం. ఇకనుండి తమ రచనలను చందాలను
కార్యదర్శిని, ఆంధ్ర మహిళా సభ, బర్కత్‌పుర,
హైదరాబాదుకు పంపండి.

★

ఆంధ్ర మహిళల యేకైక అభ్యుదయ మాస పత్రిక.
సంవత్సర చందా: రు. 6 లు